# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

# యుటియఫ్ 13వ రాష్ట్ర మహాసభలు

**2012 డిసెంబర్ 9,10,11 తేదీలు, తిరుపతి**

## విజయవంతం చేయండి - ఆహ్వాన సంఘం విజ్ఞప్తి

ఉపాధ్యాయ ఉద్యమ సారధి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 13వ రాష్ట్ర మహాసభలు రానున్న డిసెంబర్ 9,10,11 తేదీల్లో తిరుపతిలో జరుగనున్నాయి. ఈ మహాసభల నిర్వహణా బాధ్యతను యుటియఫ్ చిత్తూరు జిల్లాశాఖ సగర్వంగా స్వీకరించింది. రాష్ట్ర పరిపాలనలో, విద్యారంగంలో, ఉపాధ్యాయ ఉద్యమాలలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో జరుగుతున్న యుటియఫ్ రాష్ట్ర మహాసభలకు ఎంతో ప్రాధాన్యత వున్నది.

పాలనారంగంలో అలుముకున్న అనిశ్చిత పరిస్థితి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నది. క్షేత్రస్థాయి విద్యాధికారులు లేకపోవటం వలన పాఠశాలల పర్యవేక్షణ కునారిల్లిపోయింది. ఎంఇఓ బాధ్యతలను హెడ్మాష్టర్లపై మోపటం వలన వారు హైస్కూళ్లకు దూరమవుతున్నారు. రాజీవ్ విద్యామిషన్ నియమిస్తున్న అధికారులు, చెలాయిస్తున్న అధికారాలతో ద్వంద్వ పరిపాలన నడుస్తోంది. దానితో ఉపాధ్యాయులపైన సరికొత్త వత్తిళు,, పాఠశాలల పని విధానంలో గందరగోళ పరిస్థితులు తలెత్తున్నాయి. మరోవైపు టెట్, కామన్ సిలబస్, దేశమంతటా ఒకే పరీక్షా విధానం తదితర విషయాలతో విద్యారంగంపై కేంద్ర పెత్తనం పెరిగిపోతోంది. విద్యాహక్కు చట్టం, రాష్ట్రీయ మాధ్యమిక్ శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ), కంప్యూటర్ విద్య, సక్సెస్ తదితర పేర్లతో ఎన్నో పథకాలు వస్తున్నట్లు ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకొంటున్నా పరిస్థితి మాత్రం నానాటికీ దిగజారి పోతోంది. దీనిని చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో వున్న ఉపాధ్యాయుల ఆర్థిక స్థితి, సాంఘిక హోదా మెరుగ్గా వుండే విధంగా జీత భత్యాలు, యితర సదుపాయాలు వుండాలని కొఠారి కమీషన్, చెన్నుపాటి లక్షయ్య తదితర అనేకమంది ప్రముఖులు ఆకాంక్షించారు. వాటిని సాకారం చేయటానికి యుటియఫ్ చేసిన నిరంతర ఉద్యమాల ఫలితంగా అనేక విజయాలు లభించాయి. తొమ్మిదో పీఆర్సీతో ఉపాధ్యాయులకు మెరుగైన పేస్కేళ్ళు సాధించాము. ఈ వరవడిని రానున్న పదో పీఆర్సీలో కూడా కొనసాగించాలి. అసంబద్ధమైన అప్రెంటిస్ విధానానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేసి సాధించిన నోషనల్ ఇంక్రిమెంట్లతో రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు లబ్ది చేకూరింది. తుదకు ఆ వెట్టి చాకిరీ అప్రెంటిస్ వ్యవస్థను రద్దు చేయించాము. అలాంటి నోషనల్ ఇంక్రిమెంట్లను యిప్పుడు స్పెషల్ టీచర్ సర్వీస్‌కీ సాధించాలి. ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల అన్‌ట్రైన్డ్ సర్వీస్‌కీ, స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్‌కీ నోషనల్ ఇంక్రిమెంట్లు పిఎఫ్ పాత పెన్షన్ సాధించడంతో ఉపాధ్యాయ రంగంలో సామాజిక న్యాయాన్ని సాధించే దిశలో చరిత్రాత్మక విజయాన్ని సాధించిన యుటియఫ్ యిప్పుడు వారి ఉన్నత చదువులకు ఆన్‌డ్యూటీ సదుపాయం కోసం కృషి చేస్తున్నది.

ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులతో సమానంగా మున్సిపల్ టీచర్లకు అన్ని సదుపాయాలూ సమకూరుతున్నాయి. 010 పద్దుతో జీతాలు, నోషనల్ ఇంక్రిమెంట్లు, డిఎస్‌సి ద్వారా నియామకాలతోపాటు హెల్త్‌కార్డులకు మార్గం సుగమం అయింది. సర్వీస్ రూల్స్ జిఓ కొద్ది రోజుల్లో రానున్నది. జీపీఎఫ్ పథకం వర్తింపు ఉత్తర్వులు రానున్నాయి. ఇదే విధంగా ఎయిడెడ్ టీచర్లకు ప్రమోషన్లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, హెల్త్‌కార్డులు తదితర సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుంది. టిటిడి స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు వర్తింప చేసే కృషి జరగాలి.

కేంద్ర ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో సమానంగా రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలకు, మహిళా టీచర్లకు రెండు సంవత్సరాల చైల్డ్‌కేర్ లీవ్ సదుపాయాల కోసం పోరాడాలి. 2004 తర్వాత అపాయింట్ అయిన వారికి సిపిఎస్ పథకాన్ని రద్దు చేయించి ప్రభుత్వ పెన్షన్ స్కీమ్‌ని వర్తింప చేయాలి. నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ), విద్యార్థుల దేహదారుఢ్యాన్ని కొలవటం, గ్రేడింగ్ విధానం వంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించాలి. నిరుత్సాహంగా, నిష్ప్రయోజనంగా అమలు చేస్తున్న ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయాలి. తరగతి గదిలో సెల్‌ఫోన్ వాడకాన్ని మానివేయటం, మెరుగైన విద్యా బోధనకు కృషి చేయటం వంటి స్వయంక్రమశిక్షణకు ఉపాధ్యాయులను చైతన్యపర్చాలి.

పైన పేర్కొన్న విధంగా పాఠశాల విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ ఉద్యమ పటిష్టతకు నిర్మాణాత్మకం ప్రతిపాదనలు, ప్రణాళికల కోసం యుటియఫ్ మహాసభలు జరుగనున్నాయి. రాష్ట్రమంతటి నుండి వేలాదిమంది ఉపాధ్యాయులు, యితర రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, మేధావులు, అధికారులతో సహా అనేకమంది ప్రముఖులు యీ మహాసభల్లో పాల్గొంటారు. వారందరికీ మంచి ఆతిథ్యం యిచ్చి మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపైన వున్నది. రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ఎక్కువమంది ఉపాధ్యాయులతో చిత్తూరు జిల్లాకి ప్రత్యేకత వున్నది. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఇద్దరు ఎమ్మెల్సీలను వరుసగా రెండుసార్లు గెలిపించిన చరిత్ర చిత్తూరు జిల్లా యుటియఫ్ సభ్యులు, సానుభూతిపరులు, విద్యారంగ శ్రేయోభిలాషులకు వున్నది. ఈ మహాసభల నిర్వహణతో మరో చరిత్ర సృష్టించే అవకాశం మనకి లభించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఉద్యమాభివందనాలతో....

తిరుపతి

ది.17.09.2012

**ఆహ్వాన సంఘం**

| గౌరవ చైర్మన్ | చైర్మన్ | కో-చైర్మన్ | కోశాధికారి | ప్రధానకార్యదర్శి |
|---|---|---|---|---|
| వి.బాలసుబ్రహ్మణ్యం | వై.శ్రీనివాసులురెడ్డి | జి.శ్రీరామమూర్తి | ఎస్.హేమాద్రి | ఎన్.సోమచంద్రారెడ్డి |
| ఎమ్మెల్సీ | ఎమ్మెల్సీ | యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు | | యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి |

## వైస్-చైర్మన్‌లు

శ్రీ పి.కోదండరెడ్డి
UTF జిల్లా గౌరవాధ్యక్షులు

శ్రీ కె.రమణయ్య
UTF జిల్లా సహాధ్యక్షులు

శ్రీ కె.వరలక్ష్మి
UTF జిల్లా సహాధ్యక్షులు

శ్రీ ఎస్.రవిప్రకాశ్
UTF జిల్లా కోశాధికారి

శ్రీ వై.చంద్రశేఖర్ రెడ్డి
UTF రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

శ్రీ ఎస్.హెచ్.రహమాన్
UTF రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## గౌరవ సలహాదారులు

శ్రీ కందారపు మురళి
CITU జిల్లా ప్రధానకార్యదర్శి

శ్రీ పి.కృష్ణారెడ్డి,జిల్లా అధ్యక్షులు
గెజిటెడ్ హెడ్మాష్టర్ సంఘం

శ్రీ పి.వెంకటరత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు
వ్యవసాయ కార్మిక సంఘం

శ్రీ ఛాయా మోహన్
రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, JVV

శ్రీ డబ్ల్యు.రాజేంద్ర,వైస్‌ఛాన్సలర్
ఎస్‌వి.యూనివర్శిటీ, తిరుపతి

శ్రీ వి.కృష్ణమనాయుడు
APNGO జిల్లా అధ్యక్షులు

శ్రీ పి.మోహనమూర్తి
TTD లెక్చరర్ల సంఘం

శ్రీ ఎం.పురుషోత్తంరెడ్డి
మధ్యతరగతి ఉద్యోగులు సమన్వయ కమిటీ

శ్రీ కె.శ్రీనివాస్
జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ

శ్రీమతి డా॥ఎస్.రత్నమాలిక, వైస్‌ఛాన్సలర్
పద్మావతి మహిళా యూనివర్శిటీ

శ్రీ డా॥కె.విజయలక్ష్మి
JVV జాతీయ నాయకులు

శ్రీమతి పి.యశోద
ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి

శ్రీ ఎస్.జయచంద్ర
ప్రధానకార్యదర్శి, మేట్స్ సంఘం

శ్రీ కె.రామచంద్రారెడ్డి, UTF
జిల్లా మాజీ అధ్యక్షులు

డా॥ ప్రభాకరరావు,వైస్‌ఛాన్సలర్
ఎస్.వి.వెటర్నరీ యూనివర్శిటీ

## కార్యదర్శులు

శ్రీ ఎస్.ఎస్.నాయుడు, UTF జి॥కా॥
శ్రీ డి.నిర్మల, UTF జిల్లా కార్యదర్శి
శ్రీ టి.చంద్రశేఖర్ రెడ్డి, UTF జి॥కా॥
శ్రీ కె.ఎస్.బి.సూర్యప్రకాశ్, UTF జి॥కా॥
శ్రీ టి.రఘుపతిరెడ్డి, UTF జి॥కా॥
శ్రీ ఎం.స్వామినాథన్, UTF జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్
శ్రీ టి.సీతారాంరెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు
శ్రీ పి.చైతన్య,సిఐటియు, జిల్లా అధ్యక్షులు
శ్రీ గజేంద్ర,జిల్లా కార్యదర్శి, డివై.ఎఫ్ఐ
శ్రీ జి. వెంకటేశ్, మధ్యతరగతి ఉద్యోగులు సమన్వయ కమిటీ
శ్రీ ఏ.కుమార్, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్
శ్రీ టి.రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం
శ్రీ వి.ఆర్.చంద్రశేఖర్, జిల్లా ప్ర॥కా॥ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం

శ్రీ ఎం.సోమశేఖర్‌నాయుడు, UTF జి॥కా॥
శ్రీ ఎన్.గుణశేఖర్ రెడ్డి, UTF జిల్లా కార్యదర్శి
శ్రీ టి.ఉత్తన్న, UTF జిల్లా కార్యదర్శి
శ్రీ ఎస్.ప్రేమ్‌కుమార్, UTF జి॥కా॥
శ్రీ జి.రాధాకృష్ణ, UTF జిల్లా కార్యదర్శి
శ్రీమతి జి.ఉదయలక్ష్మి, UTF రా॥కా॥సభ్యులు
శ్రీ కె.పట్టాభి, UTF జిల్లా కార్యదర్శి
శ్రీ పి.యాదగిరి, జానపద కళాకారుల సంఘం
శ్రీ పి.హేమలత,శ్రామిక మహిళా సదస్సు
శ్రీ ఓ.వెంకటరమణ,ప్రజానాట్య మండలి
శ్రీ శ్రీధర్, జిఎస్ పోస్టల్ ఉద్యోగుల సంఘం
శ్రీ గోపి, ప్రధానకార్యదర్శి, జర్నలిస్టు సంఘం
శ్రీ వి.రవి, జిల్లా అధ్యక్షులు జూనియర్ కళాశాలల సంఘం
శ్రీ ఓ. నాగసురేష్, జిల్లా ప్ర॥కా॥ జూనియర్ కళాశాలల సంఘం

శ్రీ ఎస్.రెడ్డెప్ప, UTF జి॥కా॥
శ్రీ కె.ముత్యాలరెడ్డి, UTF జి॥కా॥
శ్రీ పి.సుబ్రహ్మణ్యం, UTF జి॥కా॥
శ్రీ ఎం.జనార్ధన్‌రెడ్డి, UTF జి॥కా॥
శ్రీ ఎం.డి.షకీల్, UTF జి॥కా॥
శ్రీ బి.నాగరాజు, జిల్లా ప్ర॥కా॥ పట్టణ పేదల సంక్షేమ సంఘం
శ్రీ షాదిక్, జిల్లా అధ్యక్షులు, ఎస్ఎఫ్ఐ
శ్రీ రాజు, జిల్లా ప్ర॥కా॥ బిఎస్ఎన్ఎల్
శ్రీ ఎం.నాగార్జున, టిటిడి స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్
శ్రీ ఉదయ కుమార్, జిఎస్ మెడికల్ రిప్రజంటేటివ్
శ్రీ డి.హరినాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం, చిత్తూరు
శ్రీ ఆర్.సురేంద్రనాయుడు,ప్ర॥కా॥ కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం,చిత్తూరు జిల్లా

## కార్యవర్గం

అన్ని మండల / పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు

**యుటియఫ్ 13వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేద్దాం !**
**ప్రభుత్వ విద్యారంగానికి దిశానిర్దేశం చేద్దాం !!**